

వర్క్‌షాప్‌ను ప్రారంభించి మాట్లాడుతున్న రిజిస్ట్రార్ జయలక్ష్మి, వేదికపై డైరెక్టర్లు కామాక్షిప్రసాద్, సుషమ తదితరులు

# సాంస్కృతిక వారసత్వాన్ని విద్యకు అనుసంధానం చేయాలి

## ● జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ జయలక్ష్మి

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): భారతదేశపు సాంస్కృతిక వారసత్వాన్ని సమకాలీన విద్య, విజ్ఞాన శాస్త్రం, సాంకేతికత, పరిశోధన, ఆవిష్కరణలతో అనుసంధానం చేయాల్సిన అవసరం ఉందని జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ జయలక్ష్మి అన్నారు. వర్సిటీలోని యూజీసీ–మాళవీయ మిషన్ టీచర్ ట్రైనింగ్ సెంటర్ (ఎంఎంటీటీసీ) ఆధ్వర్యంలో, "సంపూర్ణ విద్య కోసం భారతీయ జ్ఞాన వ్యవస్థను (ఐకేఎస్) ఏకీకృతం చేయడం" అంశంపై ఏర్పాటు చేసిన వర్క్‌షాప్‌ను మంగళవారం ఆమె ప్రారంభించారు. వర్క్‌షాప్‌నకు వివిధ కళాశాలల నుంచి హాజరైన ఆచార్యులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ భారతీయ జ్ఞాన వ్యవస్థలను తమ బోధన, పరిశోధన పద్ధతులలో ఏకీకృతం చేయడానికి తగిన మార్గాలను అన్వేషించాలని కోరారు. యూనివర్సిటీ అకడమిక్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ కామాక్షిప్రసాద్, ఎంఎంటీటీసీ డైరెక్టర్ సుషమ, మేఘా మహిళా ఇంజనీరింగ్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ సాయి వెంకటకృష్ణ పాల్గొన్నారు.

# షార్ట్ టర్మ్ కోర్సు ప్రారంభం



**జ్యోతి ప్రజ్వలన చేస్తున్న రిజిస్ట్రార్ జయలక్ష్మి**

బాలానగర్: భారతీయ విజ్ఞాన వ్యవస్థలను సమకాలీన విద్యలో అర్థవంతంగా ఏకీకృతం చేయడం షార్ట్‌టర్మ్ కోర్సు ముఖ్య ఉద్దేశమని జేఎన్‌టీయూహెచ్ రిజిస్ట్రార్ జయలక్ష్మి అన్నారు. మంగళవారం వర్సిటీలోని యూజీసీ భవనంలో 'సంపూర్ణ విద్య కోసం భారతీయ జ్ఞాన వ్యవస్థలను ఏకీకృతం చేయడం' అనే అంశంలో షార్ట్ టర్మ్ కోర్సును ప్రారంభించారు. కోర్సులో 55 మంది అభ్యర్థులు పాల్గొన్నారు. సంస్కృతి వారసత్వాన్ని సమకాలీన విద్య, విజ్ఞానశాస్త్రంతో పరిశోధన ఆవిష్కరణలతో అనుసంధానం చేయడంపై యూజీసీ డైరెక్టర్ సుష్మ ప్రసంగించారు.